నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
సోమవారం 18 మార్చి 2024
పేజీలు : 8

# నేటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు

- మండలంలో 4 పరీక్ష కేంద్రాలు, 810 మంది విద్యార్థులు - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 17): తె లంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. నేటి నుండి ఏప్రిల్ 2 తేది వరకు పరీక్షలు జరుగుతాయి. మండలంలో 4 పరీక్షల కేంద్రాలు కందుకూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 120, తెలంగాణ ఆదర్శ పాఠశాల నేదునూరు 200, తెలంగాణ ఆదర్శ పాఠశాల నేదునూరు 220, కందుకూరు మండల కేంద్రంలో నోబుల్ హైస్కూల్ 270 మంది మొత్తం 810 విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. మిగతా 2లో

## స్థానిక నేతలతో

# మోడీ చిట్‌చాట్

- పార్లమెంట్ ఎన్నికలపై వాకబు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి





రంగారెడ్డి జిల్లా (షాద్‌నగర్), మేజర్‌న్యూస్ (మార్చి 17) : నిరాడంభరతకు నిలువెత్తు నిదర్శంగా పిలువబడే భారత ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీకి చెందిన సామాన్య నాయకులతో కలివిడిగా మాట్లాడుతూ... చిట్‌చాట్ చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల పరిస్థితులను కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకోవడం గొప్ప విషయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్‌లో జరిగిన బీజేపీ బహిరంఘ సభకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ సభ ముగిసిన తర్వాత తనతోపాటు మరికొందరు నాయకులను కలిశారని, అందరిని చూడగానే నమస్కరించి తాజా రాజకీయ పరిస్థితులు ఏమిటని స్వయంగా వాకబు చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. తమలాంటి సాధారణ నాయకుల ద్వారా తాజారాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు కోరడం... వచ్చే ఎన్నికల్లో ఎలాంటి ప్రణాళికలు చేపడితే పార్టీ గెలుస్తుందో వాటిని పరిశీలించే విధంగా తమతో సమయం పంచుకోవడం జీవితంలో ఎన్నడు మర్చిపోలేని మధురానుభూతిని మిగిల్చిందని శ్రీవర్ధన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మిగతా 2లో

# కారు దిగి...

## కాంగ్రెస్‌లోకి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి

- చేవెళ్లలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : సార్వత్రిక ఎన్నికల వేల బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, ఆ పార్టీ యువ నాయకులు కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడుగా పేరున్న చేవెళ్ల తాజా ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి ఆదివారం నాడు బీఆర్ఎస్‌కు రాజీనామ చేసిన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో బలమైన నాయకులుగా పేరొందిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి, వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ సునితారెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కేసీఆర్‌కు గట్టి షాక్ ఇవ్వగా... తాజాగా చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి సైతం కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో చేవెళ్లలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారుతున్నాయనే చర్చ జోరందుకుంది. ఇప్పటికే చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ టికెట్ సునితారెడ్డికి ఇస్తారని, అందుకు తగ్గట్టుగా చేవెళ్ల సభలో స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డే... చేవెళ్ల ఎంపీ అభ్యర్థి సునితారెడ్డి అని ప్రకటించడం.. ఇప్పుడు మళ్లీ రంజిత్‌రెడ్డి తెరమీదకు రావడం వంటి పరిణామాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు అంతుచిక్కడం లేదు. మిగతా 2లో

## బిజెపితోనే

# దేశాభివృద్ధి సాధ్యం

- మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్
- మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఎన్నికల ప్రచారం ఆరంభం



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 17)ః బిజెపితోనే దేశాభివృద్ధి ముందుకు సాగుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్ధి ఈటెల రాజేందర్ అన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారం లో భాగంగా మేడిపల్లి శాంతి వనం పార్కు వేదికగా సమర శంఖం పూరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మరుసటి రోజే తన ప్రచారాన్ని పీర్జాదిగూడ మున్సివల్ కార్పొరేషన్ మేడిపల్లి శాంతి వనం పార్కు లో ఆదివారం ఉదయం వాకర్స్‌తో కలిసి తానూ వాకింగ్ చేస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. మిగతా 2లో



## ఇంటి ముందు ఆడుకునే

# చిన్నారిపై వీధి కుక్కల దాడి

- గ్రామాల్లో వీధి కుక్కల బారినుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి
- మరొకరికి జరగకుండా వేడుకుంటున్న చిన్నారి తల్లితండ్రులు



శామీర్పేట, మేజర్ న్యూస్ (మార్చి, 17): వీధిలో ఆడుకుంటున్న 18 నెలల చిన్నారిపై వీధి కుక్కలు స్వైర విహారం చేసి ఘోరంగా గాయ పరిచాయి. వివరాల్లోకి వెళితే ఆది వారం రోజు...మూడు చింతలపల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామానికి చెందిన కరుణాకర్ దంపతుల చిన్నారి రుష్మితా సాయి 18 నెలల పాప ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు గుంపుగా వచ్చి పాపపై దాడికి పాల్పడ్డాయి. కుక్కలు చుట్టుముట్టి పాప ముఖం ఇతర భాగాలపై కరిచి ఘోరంగా దాడి చేశాయి. గమనించిన స్థానికులు, కుటుం బీకులు కుక్కలను చదరగొట్టి పాపను చికిత్స నిమిత్తం హైదరాబాద్ నగరంలోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు అక్కడి వైద్యుల సూచన మేరకు, మెరుగైన చికిత్స కొరకు అనంతరం ఉస్మానియా ఆస్పత్రికి తరలించామని రుష్మితా సాయి తల్లి తండ్రులు తెలిపారు. చికిత్స నిమిత్తం డబ్బులు కూడా లేవని తండ్రి కరుణాకర్ బోరుణ విలపించాడు. గతంలో సైతం గ్రామములో ఇలాంటి సంఘటనలు అనేక సార్లు జరిగాయని స్థానిక పంచాయతీ అధికారులకు తెలిపిన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటన మరొకరికి జరగకుండా కాపాడవలసిందిగా ఉన్నతాధికారులకు విన్నవించారు.

## 100 రోజుల కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో

# పారదర్శకమైన మార్పులు తెచ్చాం



## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 17)ః కాంగ్రెస్ పార్టీ ప్రాజా పాలన 100 రోజుల పాలనలో పారదర్శకమైన మార్పులు తెచ్చామని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం పరిగి పట్టణంలో ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా కి సాగునీరు అందించడానికి ప్రభుత్వము తరపున కృషి చేస్తానని తెలిపారు.. జర్నలిస్ట్ ల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ...100 రోజుల్లో పరిగి నియోజకవర్గం లో రూ.4770 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృధి వైపు అడుగులు పడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృధి పథకాలు తెచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన 6 గ్యారెంటీ లలో 80% హామీలు నిరవేర్చం అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృది చేస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



# యువత సమాజానికి దిక్సూచీలుగా మెలగాలి

**- మీరు ఇచ్చే సలహాలను ఆచరణలోకి తీసుకుంటా - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు - కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నీ వేడుకలకు హాజరు - విజేత జట్టుకు రూ.50,000 ప్రైజ్‌మనీ అందజేత**



షాద్‌నగర్ (కొత్తూరు), మేజర్‌న్యూస్ (మార్చి 17) : యువత సమాజానికి దిక్సూచీలుగా వెలగాలని, పలువురికి ఆదర్శంగా ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. భావి తరాలకోసం చేసే పనిలో మీ విలువైన సూచనలు, సలహాలు అందజేయాలని ఈ సందర్భంగా శంకర్ కోరారు. ఆదివారం నాడు కొత్తూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శంకర్ ప్రారంభించి తిలకించారు. కొత్తూరు మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డితో పాటు పలువురు మండల నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన శంకర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ఇలా అన్ని వర్గాల వారు నశించిపోయారని, ఇక కాంగ్రెస్ పార్టీ గెలిచాక అందరి జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఎలాంటి రాజకీయ పట్టింపులకు పోకుండా సమర్థవంతమైన పాలన కొనసాగిస్తానని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, వ్యక్తిత్వ దృఢత్వం జరుగుతుందని, యువతను ప్రోత్సహించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పెట్టుకుందని పేర్కొన్నారు. దేశాన్ని సమర్థవంతంగా ఎలాంటి అలజడులు లేకుండా సక్రమంగా నడపాలంటే కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకత పాలనలో ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్రికెట్ నిర్వాహకులకు రూ.50వేలు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రవీందర్ రెడ్డి, మామిళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈము రైతులను ఆదుకోండి

**- వారు తీసుకున్న రుణాలను మాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి - తెలంగాణ ఈము రైతుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి - తమకు న్యాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి విన్నపం - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనూ... కలిసిన ఈము రైతులు**

రంగారెడ్డి జిల్లా (షాద్‌నగర్) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఈము పక్షుల పెంపకందారులు (రైతులు) తీవ్రంగా నష్టపోయారని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. వెంకటేశ్వర రెడ్డి పలువురు రైతులతో కలిసి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను ఆదివారం నాడు కలిశారు. బ్యాంకు రుణాలు చెల్లించలేని స్థితిలో రైతులు ఉన్నారని వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా రైతులు వాపోయారు. ఇతర రాష్ట్రాల్లో ఈము పక్షులకు పెంచే రైతులకు రైతు రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. నాబార్డు పథకంలో రుణాలు పొంది నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని రైతులు మంత్రిని కోరారు. ఈనెల 14న రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీలో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈము రైతులకు భరోసా ఇచ్చారని వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోలేకపోతున్న తమ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వమైన చొరవ చూపి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్‌లో చేరిన నర్సప్పగూడ, కొడిచర్ల బీఆర్ఎస్ ఎంపీటీసీలు

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్**




షాద్‌నగర్ (కొత్తూరు), మేజర్‌న్యూస్ (మార్చి 17) : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ ఇస్తున్నారు ఆ పార్టీ ఎంపీటీసీలు. ఎన్నిక సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరిగాయి. తాజాగా నియోజక వర్గం పరిధిలోని కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నర్సప్పగూడ ఎంపీటీసీ కలమ్మ, ఆమె తనయుడు యాదగిరి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... మన్నె జీవన్ రెడ్డి గెలుపు కోసం జిల్లాలోని ఎంపీటీసీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందడం ఖాయమని ఈ సందర్భంగా శంకర్ తెలిపారు. పార్టీపై ఎంతో నమ్మకంతో వస్తున్న వారికి అన్ని వేళల్లో అండగా ఉంటానని పేర్కొన్నారు.

## స్థానిక నేతలతో

# మోడీ చిట్‌చాట్

మొదటిపేజీ తరువాయి...

## సార్వత్రిక ఎన్నికల్లో... బీజేపీకి 400 స్థానాలు

**– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య**

రంగారెడ్డి : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400లకు పైగా స్థానాలు వస్తాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య తెలిపారు. నగర్‌కర్నూల్‌లో జరుపతలపెట్టిన బీజేపీ బహిరంగా సభకు హాజరైన ప్రధాని మోడీతో ప్రత్యక్షంగా కలుసుకున్నారు. మోడిని ఎన్నిసార్లు కలిసినా ఆయనలోని చరిష్మా తగ్గలేదని దేశ ప్రజలకు 97 కోట్ల ఓటర్లకు దిశా నిర్దేశం చేసే ఏకైక శక్తి నరేంద్ర మోడీ అని అందే బాబయ్య కొనియాడారు.

# కాంగ్రెస్‌లోకి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డేనా.?

ఆదివారం నాడు బీఆర్ఎస్‌కు రాజీనామ చేసి కాంగ్రెస్‌లో చేరిన రంజిత్‌రెడ్డి చేవెళ్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. మొదట ఆయన బీజేపీలో చేరతారనే ప్రచారం జరిగినా... ఆ పార్టీ చెవేళ్ల ఎంపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ రంజిత్ రెడ్డికి ఎంపీ టికెట్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# నేటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి...** ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు గంట ముందే పరీక్షల కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఈ సారి 5 నిమిషాల ఆలస్యంగా వచ్చిన పరీక్ష హాల్లోకి అనుమతించాలనే నిబంధనలు ఉన్నాయి.

## బిజెపితోనే

# దేశాభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి...

అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సర్వతోముఖాభివృద్ధికి, భద్రతకు, రాజీ లేని అభివృద్ధి జరగాలంటే బీజేపీని ఆదరించాలని కోరారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలంటే బీజేపీకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందడంతో పాటు సమర్ధవంతమైన మోడీ సారధ్యంలో అంతర్జాతీయంగా భారత దేశం కీర్తి ప్రతిష్టలు గడిస్తుందని అన్నారు. ఒకనాడు మన దేశాన్ని అవమానించిన ప్రపంచ పెద్దన్నగా చెప్పుకొనే అమెరికా సైతం నేడు మనకు ఎర్ర తివాచీ పరుస్తోందని చెప్పారు. ప్రపంచంలో ఆయన నాయకత్వం అభిలషిస్తున్నవారి సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతోందన్నారు. భారత దేశ సుస్థిరత, సంక్షేమం కోసం నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ పాలన ఎంతో అవసరమని అన్నారు. భారత దేశ భద్రత, సుస్థిరత, సంక్షేమం, అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఈటెల రాజేందర్ కోరారు, తనను ఎంపీగా గెలిపిస్తే మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు. ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో జాప్యం నివారించి త్వరితగతిన పనులు జరిగేలా చర్యలు తీసుకొంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు నెమలికొండ అనిల్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, నాయకులు చారగొండ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు ,పెన్నులను పంపిణీ చేసిన కార్పొరేటర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ జన్మదిన వేడుకల్ని నేతాజీ నగర్ కాలనీ వాసులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ గన్ ఫౌండ్రీ ,నేతాజీ నగర్ బస్తీల్లో విద్యార్థులకు పరీక్షల రైటింగ్ ప్యాడలను, పెన్నులను అంద చేశారు. విద్యార్థులు చివరి వార్షిక పరీక్షలను బాగా రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఎం వినోద్ కుమార్ కార్పొరేటర్ ను శాలువతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

## మామ ఫిర్యాదుతో కేసు నమోదు : ఎస్ఐ విఠల్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 17): అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సిరిగిరిపేట గ్రామానికి చెందిన వడ్డే పరమేష్ (30) తల్లిదండ్రులు లేకపోవడంతో వదిన అన్న దగ్గరనే జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం మృతుడు పరమేష్ మృతి చెందిన విషయం తెలవడంతో గ్రామానికి వెళ్లి శవాన్ని పరిశీలించి పోస్టుమార్టం అనంతరం గ్రామస్తులకు అప్పచెప్పారు. ఈ మృతిపై అనుమానం ఉన్నట్లు వదినమ్మ, అన్నయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



కీసర,మేజర్ న్యూస్:చిర్యాల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్లు కీసర సిఐ వెంకటయ్య మీడియాకి తెలియజేశారు. సుమారు 30–40 వయస్సు కల్గిన మగ మనిషి ఎత్తు 5.7గా ఉన్నట్లు గుర్తించారు. మృతుడు బట్టతల ఉండి విగ్ ధరించి ఉన్నాడని అతడి నడుముకి మొలత్రాడు వంటిపై కేవలం 90ఎంఎం బ్రవున్ రంగు భిస్స కంపెనీ అండర్ వేర్ ధరించి ఉన్నాడని తెలియజేశారు. గుర్తు పట్టినవారు తప్పక ఈ నంబర్‌లకు 1) 8712662107 2) 8712662107 3) 8712662114 సంప్రదిచగలరని సిఐ సూచిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి, 17) : గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన షామిర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద చెరువు కట్ట మైసమ్మ బ్రిడ్జి దాటిన తర్వాత సోని దాబా ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని,ఆదివారం ఉదయం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి ని గుర్తుతెలియని వాహనం కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.ఆ వ్యక్తి వయసు సుమారు 40 సం.లు ఉంటాయని, పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం పరీక్షకు గాంధీ ఆసుపత్రి సికింద్రాబాద్ తరలించారని పేర్కొన్నారు. అట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే... ఈ క్రింద సూచించిన ఫోన్. 9490617142, 9490617231, 8712663264 నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

# విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరం

● 10వ, తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ ● పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 17): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. సరైన ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షల సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రభుత్వం నిర్ణయించిన సమయానికంటే ముందే పరీక్షా హాళ్లకు చేరుకునే విధంగా పక్క ప్రణాళిక చేసుకోవాలని అన్నారు.ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచిస్తూ పరీక్షలు రాసే ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన పానుగంటి మహేష్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 17) : రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి ప్రీతమ్ ను మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పానుగంటి మహేష్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం దళితుల అభ్యున్నతికై కృషి చేస్తున్న నాగరి ప్రీతమ్ కు ఎస్సీ సెల్ చైర్మన్ పదవి రావడం యావత్ దళిత సామాజిక వర్గానికి సంతోషకరమైన విషయం అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత వర్గాలను ప్రగతి పదంలో నడిపిస్తూ ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, నర్సింగ్ రావు, నాగేందర్, రామలింగం, బాబు తదితరులు ఉన్నారు.

# చిన్నారి హాస్పిటల్‌ను ప్రారంభించిన స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 17): పరిగి పట్టణంలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ చంద్రకాంత్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చిన్నారి హాస్పిటల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే టి. రాంమోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైద్య రంగంలో సేవ చేయడం అదృష్టమని, వైద్యం అందిస్తూ అందరికి అందుబాటులో ఉంటూ సేవా చేయాలని స్పీకర్ సూచించారు.



చిన్నారి హాస్పిటల్ ను ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో డాక్టర్ చంద్రకాంత్

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

● ఎంఈఓ చంద్రప్ప

కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 17): సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేసినట్లు మండల విద్యాధికారి చంద్రప్ప తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో కోట్పల్లి 64, రాంపూర్ 6, మోత్కుపల్లి 24, ఎన్నారం 11, కోటపల్లి కేజీబీవీ 49, మొత్తం175 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నార ని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫర్నిచర్, శానిటేషన్, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

# మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసిన అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి, 17): మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వ కలవడం జరిగింది అన్నారు. వారు మాట్లాడుతూ...ప్రజా పాలనలో ఎనలేని సేవలు మూడు దపాలుగా అందిస్తున్న మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. కలసిన ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 17): ఈనెల 19, 20, 21 తేదీలలో పరిగి పట్టణం బాలాజీ నగర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కుటుంబ సపరివార సమేతంగా మూడు రోజులపాటు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం



పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిని సన్మానించిన మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 17): తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డిని మైనారిటీ నాయకులు సన్మానించారు. ఆదివారం కొడంగల్‌లో మైనారిటీ నాయకులు ఆసిఫ్‌ఖాన్, ఎస్ఎం.గౌసన్, తాహెర్‌పాష, రహమత్‌ఖాన్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన గురునాథ్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించడం సంతోషదాయకం అన్నారు.

# మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ కుమార్ పార్థివదేహానికి నివాళ్లు అర్పించిన ఎస్పి ఎన్.కోటిరెడ్డి



పార్థివదేహానికి నివాళ్లు అర్పిస్తున్న ఎస్పి ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 17):
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ కుమార్ పార్థివా దేహానికి జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి నివాళ్లు అర్పించారు. ఆదివారం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉన్న పార్థివదేహానికి నివాళ్లు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ఎప్పటికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడదల చేసిన ఎస్సై శ్రీకాంత్



తకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : మండల పరిదిలోని చంద్రధన గ్రామంలో ఈ నెల 26వ తారీకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా విష్కరణకు సంబందించిన కరపత్రాన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కులాలకు, మతలకు, రాజకీ యాల కతీతంగా అందరిని భాగస్వామ్యం చేసే విధంగా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ , పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు సుధాకర్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, నాయకులు కనుక వెంకటయ్య, ఎమ్మార్పీస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిది పోతుగంటి కృష్ణ మాదిగ, నాయలుకు ధర్వుల రామచంద్రయ్య మాదిగ, పోతుగంటి కుమార్ మాదిగ, కిరణ్ పూలే, అశ్వ యాదయ్య, వెంకటేష్, శ్రీను, కార్యనిర్వాహకులు గణేష్, కుమార్, అనిల్, మల్లేష్, రమేష్, నాయలుకు కటిలా శేఖర్ యాదవ్, పోతుగంటి శేఖర్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, గణేష్, శ్రీరాములు, సత్యం, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వానము



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామంలో ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం తన అనుచరులతో పాటు ఆలయ చైర్మెన్ లట్టు పల్లి మధుకుమార్ రెడ్డితో కలిసి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. అదే విధంగా జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు అచారికి, తలకొందపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఓరుగంటి వెంకటరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు శ్రీనులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం, శంకర్, బిక్షపతి, శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోదీని కలిసిన రాంపాల్ నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 17 ) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక బిజెపి విజయసంకల్ప సభ లో పాల్గొన డానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ రాంపాల్ నాయక్ మర్యా దపూర్వకంగా కలు సుకున్నారు. ఈ సందర్భంగా మోడీకి నమస్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, తాను మున్సిపాలిటీ అభివృద్ధి గురించి ప్రధాని కి వివరించినట్లు చైర్మన్ రాంపాల్ నాయక్ తెలిపారు.

# చల్లా నర్సింహరెడ్డికి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్ న్యూస్ ( మార్చి 17): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోచ్చేందుకు కృషి చేసిన నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డికి అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఆదివారం కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బుక్క పాండురంగారెడ్డి, వత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువమోర్చ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి టి.యాదిష్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మార్చి 17): భారతీయ జనతా పార్టీ యువమోర్చ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా రెండవ సారి మహేశ్వరం మండలం దబిల్‌గూడ గ్రామానికి యువనేత టి.యాదిష్ నియామక మయ్యారు. రాష్టీయ స్వయం సేవక్ సంఘ్‌లో కార్యకర్తగా చురుకైనా పాత్ర పోషించి తదనంతరం ధర్మజాగరణ సమితి మండల అధ్యక్షులుగా, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షునిగా, మండల బీజేవైయం అధ్యక్షుడుగా, జిల్లా ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించాడు, పెండ్యాల ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహించి, మండల రాజకీయాలలో క్రియాశీలకంగా అలంచెలంచులుగా ఎదిగిన యాదీష్ సేవలు గుర్తించి బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా యువమోర్చ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారు. జిల్లాలో యువతను మరింత ప్రోత్సహించేందకు రెండవ ధపా అధ్యక్షునిగా నియమించింది. ఈసందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, రాష్ట్ర బీజేవైయం అధ్యక్షుడు చేవేళ్ళ మహేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. యాదీష్ నియామకం పట్ల బీజేపీ, బీజేవైఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆమనగల్లులో కొనసాగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 17 )ఆమనగల్లు పట్టణంలోని వెంకటగిరి దేవస్థానంలో స్వయంభు శ్రీ శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి 124 బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు స్వామివారికి అర్చకులు శ్రీవారికి అభిషేకము ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని వేద మంత్రాల మధ్య వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు వైభ వోపేతంగా నిర్వ హించేందుకు ఆల యం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రధాన అర్చకుడు కిట్టయ్య తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో నిహాల్, అనిల్, వెంకటరమణాచారి, కృాఎష్ణ చైతన్య చారి, సంజీవ్ పాండే, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చల్ల నరసింహారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 17): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డికి తెలంగాణ రాష్ట్ర కార్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ముఖ్యమంత్రి నియమించారు. ఆదివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చైర్మన్ పదవి ఎంపిక చేయడం చాలా సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చల్ల. కృాఎతజ్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి చల్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# స్వర్ణకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మార్చి 17) స్వర్ణకారుల అభివృాఎద్ధికి తన వంతు కృాఎషి చేస్తానని శంకర్ పల్లి మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు వెంకట చారి అన్నారు. శంకర్ పల్లి లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా వెంకట చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికై కృాఎషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా శ్రీకాంతాచారి, విశ్వవిజ్ఞాన చారి, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, జాయింట్ సెక్రటరీగా శ్రవణ్ కుమార్ కోశాధికారిగా జగన్మోహన్ చారి, గౌరవ అధ్యక్షులుగా అంజయ్య చారి, అచ్యుత చారి, రాజేందర్ చారి లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాస్ చారి, బి శ్రీనివాస్ చారి, జగన్ చారి, అనంత చారి తదితరులు పాల్గొన్నారు.

# డైరీ డెవలెప్‌మెంట్ కో ఆపరేటివ్ నూతన చైర్మెన్‌ను కలిసిన నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 17) : డైరీ డెవలెప్‌మెంట్ కో-ఆపరేటివ్ చైర్మెన్‌గా ఎన్నికైన బొర్రా జ్ఞానేశ్వర్‌ను నార్సింగి మున్సిపాలిటీ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌ను ఆయన పార్టీ నాయకులతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. డైరీ డెవలెప్‌మెంట్ చైర్మెన్‌గా జ్ఞానేశ్వర్ తనకంటూ ప్రత్యేక ముద్రను చూపుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ.అభిలాష్, డి.శివ, బీ.నరేంద్ర, ఎం.సుధాకర్, ఎన్.మహేందర్, బీ.రాజు, ఆర్.రాజు పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం: ఈటెల



వినతి పత్రం అందజేస్తున్న పద్మశాలి సంఘ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17): బిజెపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీలో పద్మశాలి సంఘం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మల్కాజ్గిరి నుండి ఎంపీగా పోటీ చేస్తున్నందున తనను గెలిపియాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలీల అభివృద్ధికి తాను కట్టబడి ఉన్నానని తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు పద్మశాలి మార్కండేయ భవన నిర్మాణానికి తమ సహాయ సహకారాలు అందించాలని, పద్మశాలి స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ ఛైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి , పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి నాగేశ్వర్ రావు,ఉపాధ్యక్షులు వెంగల మధుసూదన్, అక్కాలా సురేష్, డుడుక రమేష్, మంత్రి వెంకటేష్, మాన్న ఆనంద్, ఇరుకుల శ్రీనివాస్ ,పెంట చద్రమౌలి,చిలివర్ నర్సింగ్,భూపతి, రాజయ్య, బాలరాజ్,శ్రీశైలం, బలనార్సింహ,సాగర్, నరేందర్, మహిళా సంగ నాయకులు వేంగల పద్మ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.



ఈటెలను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళలు

## పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం



పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ బి.పకీరప్ప తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 17): సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం హస్నాబాద్, పర్సాపూర్, బొంరాస్‌పేట్ మండలంలోని లింగన్‌పల్లి మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు బి.పకీరప్ప, సయ్యద్ అంజద్, కాశప్ప, పీఏసీఎస్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్‌గుప్త, కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, దాసప్పయాదవ్, మురారి వశిష్ట, జయతీర్థచారి, నర్సన్‌గౌడ్, సయ్యద్ మునీర్, రాజేందర్, రమేశ్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత గురునాథ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం హర్షనీయమన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం

### మారుతీ కిరణ్



విరాళం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 17): దోమ మండల పరిధిలోని మైలారం గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి, బిజెపి పరిగి నియోజక వర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం దేవాలయాన్ని సందర్శించి, కమిటీ సభ్యులతో ఆలయం నిర్మాణ పనుల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా మారుతి కిరణ్ మాట్లాడు తూ... ప్రతి గ్రామంలో ఆలయాల పునర్నిర్మాణం, హైందవ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పాడాలని, అందుకు నా పక్షాన, భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. పరిగి నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో ఆలయాల పునర్నిర్మాణం కోసం ఆర్థికంగా తనవంతు సహాయం చేస్తున్నానని, అదేవిధంగా హైందవ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలను అందిస్తున్నానని అన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా హిందూ ధర్మ కార్యక్రమాలను చేస్తున్నానని అన్నారు. అనంతరం వారి సేవలను అభినందిస్తూ, ఆలయ కమిటీ సభ్యులు మారుతి కిరణ్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూర్ సర్పంచ్ కేశవులు, టెలికాం అడ్వైసరి కమిటీ సభ్యులు హరికృష్ణ, బీజేపీ జిల్లా నాయకులు ఆంజనే యులు, ఆలయ కమిటీ సభ్యులు బోయిని గోవర్ధన్, మొగులయ్య, ఉప సర్పంచ్ నర్సింలు, బీరప్ప, వెంకటేష్, రాంచందర్, దాసు, బాలరాజ్, గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

● ఎలాంటి అనుమతులు లేకుండానే
రోడ్డు నిర్మించిన రియలె స్టేట్ వ్యాపారి



ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసిన దృశ్యం

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (మార్చి 17): పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమి (లావుని పట్టా )లో ఒక రియలేస్టేట్ వ్యాపారి ఏథేచ్చగా రోడ్డు నిర్మాణం చేశాడు. ఈ ప్రభుత్వ భూమిని ఆనుకుని తను కొనుగోలు చెసిన పట్టా భూమి ఉండడంతో ఆ భూమిని అమ్ముకోవడానికి ఈ నిర్మాణం చేసినట్టు సమాచారం. కాగా ఆ వ్యాపారి తెలివిగా... ఆ ప్రభుత్వ భూమిలో లావుని పట్టా కలిగిన ఒక వికలాంగుడైన రైతుకి కొంత డబ్బును ఆశాగా చూపి, ఈ రోడ్డు నిర్మించాడు, ఒకవేళ రెవెన్యూ అధికారులు ప్రశ్నిస్తే నేను విలాలంగుడిని నాకు నా పొలంలో తిరుగుటకు రోడ్డు నిర్మించుకున్నానని చెప్పమని సలహా కూడా ఇవ్వడం కుడా జరిగింది. కానీ ఇలాంటి అక్రమార్కుల చేతుల్లో ప్రభుత్వ భూములు నాశనం కాకుండా జిల్లా కలెక్టర్ చెర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడానికి బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బైనగారి వెంకటేష్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 17) : వేసవి ఎండలు పెరుగుతుండడం తో ప్రజల దాహార్తి తీర్చడానికి బిఎన్ఆర్ ట్రస్టు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మేడ్చల్ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్‌చార్జీ బైనగారి వెంకటేష్ అన్నారు. ఘట్‌కేసర్ గ్రామ పరిధి ప్రతాప్ సింగారం చౌరస్తాలో శ్రీ సాయితేజ రియల్ ఎస్టేట్ కార్యలయం ముందు బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు తండ్రి బైనగారి రాములు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. బిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైనగారి సత్తయ్య, నాయకులు తరిణే మహేంద్ర చారీ, చిలుక నర్సింగ్ యాదవ్, కె.లక్ష్మయ్య యాదవ్, ఎడ్ల అంజనేయలు యాదవ్, రమేష్, పాస్టర్ త్రీమూర్తి , మహేష్ గౌడ్, బైనగారి నీరజ, ముఖేష్ పటేల్, ఆకుల లక్ష్మణ్ యాదవ్, కుటుంబ సభ్యులు అండాలు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 17): రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా ఆదివారం వికారాబాద్ పట్టణంలోని ఏ.ఎం ఫిట్నెస్ ఇమ్రాన్ జిమ్ సెంటర్ లో జిమ్ నిర్వాహకులు ఇమ్రాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విందులో పాల్గొన్న ఆయన ఇమ్రాన్ ఇతర ముస్లిం సోదరులకు ఫ్రూట్స్, జ్యూస్ అందించి ఉపవాసాన్ని విరమింప చేశారు. అనంతరం శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ రోజా పేరుతో కటోర ఉపవాసం చేసే ముస్లిం సోదరు నియమా నిష్ఠలతో రంజాన్ మాసంలో ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు. తెలంగాణ అంటేనే గంగా యమునా తైజిబ్, హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల కలిసిమెలిసి రంజాన్ ఉపవాస దీక్షలలో పాల్గొనడం శుభ సూచికం అన్నారు. హిందూ ముస్లిం సోదరులు ఎప్పుడు ఇలాగే కలిసి ఉండాలని కోరారు. ఈ ఇఫ్తార్ విందులో వికారాబాద్ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు రియాజ్, అమీర్, సుజిత్, మటమ్ము, పద్మాకర్, సంతోష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



వైద్య సేవలు చేసుకుంటున్న కార్పోరేటర్ స్వాతి కృష్ణ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 17): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని శ్రీ కాకతీయ పాఠశాల ఆవరణంలో ఆదివారం నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ బొడిగె స్వాతికృష్ణాగౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నీలిమ హాస్పిటల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సేవా దృక్పథంతో ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గున్నల అశోక్ రెడ్డి, పీసర్ల సత్తి రెడ్డి,బద్దం అంజి రెడ్డి, బుచ్చి రెడ్డి, స్కూల్ యాజమాన్యం, శిబిరం నిర్వాహకులు భరత్ రెడ్డి, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టులు ప్రధానం చేసిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మున్సిపల్ గ్రౌండ్లో కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కేటగిరీల వారీగా కరాటే బెల్టులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతా నర్సింహారెడ్డి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద బావి సుదర్శన్ రెడ్డి లిక్కీ కృష్ణారెడ్డి, కరాటే సిబ్బంది, విద్యార్థులు, కరాటి మాస్టర్లు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## రోబోటిక్ మెగా ఈ వెంట్లో పాల్గొన్న మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ శ్రీ భారతి విద్యాలయంలో ఏర్పాటు చేసిన రోబోటిక్ మెగా ఈవెంట్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. శ్రీ భారతీ విద్యాలయ యాజమాన్యం జయరాం ఉపాధ్యాయులు కలిసి అతిథులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి పాఠశాల యాజమాన్యం జయరాం, సరిత, పాఠశాలసిబ్బంది, ఆనందం విద్యార్థి విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాక్టర్ చైర్మన్గా చల్లా నియామకం పట్ల హర్షం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి వరించినందుకు ఆయనను కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు చెప్పడం జరిగిందని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్దేశ్వర చారి తెలిపారు.చల్లా నరసింహారెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో... -అవినీతి,హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి

హైదరాబాద్, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలువునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు.

## చల్లా నరసింహారెడ్డికి పట్టణ మ్ఫలిక సదుపాయా ఆర్థిక సంస్థ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పట్టణ మౌలిక సదుపాయాలు ఆర్థిక సంస్థ చైర్మన్ గా ఎన్నికైన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నరసింహారెడ్డి నివాసంలో ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, కార్పొరేటర్ సుద్దాల మౌనిక శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మన్ ఘాటు మాజీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మురళి గౌడ్, విజయ్, పరుశురాం గాజుల ఆనంద్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, గల్లా శ్రీకాంత్, రాజకుమార్ ముదిరాజ్, విష్ణు, కడల జయంత్ పాల్గొన్నారు.

## గాయత్రీ నగర్లో నూతనంగా బెల్ మౌంట్ స్కూలును ప్రారంభించిన మేయర్




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ గాయత్రి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ మౌంట్ ప్రారంభోత్సవ వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు చదువులో ఎన్నో మెలికలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, రాజమణి, కీసర గోవర్ధన్ రెడ్డి, అరుణ ప్రభాకర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం కొలన్ రాంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు సంవత్సరాల కూతురుతో సహా తల్లి అదృశ్యం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్17): నాలుగు సంవత్సరాల కూతురితో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం తిమ్మి నోని పల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ యాదయ్య, అతని భార్య గుమ్మకొండ పద్మ 32 సంవత్సరాలు.అతని పిల్లలు చరణ్ వయస్సు 12సంవత్సరాలు,జయలక్ష్మి వయస్సు 10సంవత్సరాలు, మేఘన వయస్సు 4సంవత్సరాలు.గత ఐదు సంవత్సరాల క్రితం ఈటింగ్ లివింగ్ ఫుడ్ కోసం మాంకల్ గ్రామానికి వచ్చారు.ఈనెల 16న సుమారు 9గంటలకు అతను పనికి వెళ్లగా,అతని పిల్లలు చరణ్ జయలక్ష్మి పాఠశాలకు వెళ్లారు. మధ్యాహ్నం 1గంటలకు అతని పిల్లలు పాఠశాల నుండి ఇంటికి వచ్చి చూడగా, అతని భార్య, నాలుగు సంవత్సరాల కుమార్తె ఇంట్లో కనిపించలేదు.ఈ విషయమై అతని పిల్లలు అతనికి సమాచారం అందించారు. దీంతో అతను తన భార్య,కూతురు గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని గుమ్మకొండ యాదయ్య పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డికి అభినందనల వెల్లువ



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 17): తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృఎద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఎల్.బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డికి ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ,ఇంజాపూర్ గ్రామ పరిధిలోని ఆపిల్ అవెన్యూ కాలనీ, తిరుమల నగర్ మరియు తుల్జా భవాని కాలనీ వాసులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్ రెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీకి, స్థానిక ప్రజలకు చేసిన పల్ సేవలను గుర్తించిన అధిష్టానం ఒక ఉన్నతమైన స్థానం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, సామ భీంరెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, లక్ష్మీ టౌన్ షిప్ అధ్యక్షుడు బారు శ్రీనివాస్ రావు(బొగ్గు శ్రీను),తిరుమల కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆపిల్ కాలనీ అధ్యక్షులు చెన్నా రెడ్డి, తుల్జాభవాని కాలనీ అధ్యక్షులు నరేందర్, ప్రసూన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆలోచనలు యువతకు మార్గదర్శకం కావాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 17 ) పవిత్ర మాసాల్లో మహనీయుల ఆలోచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని బహుజన సంఘాల నాయకులు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలో జ్ఞాన ప్రచార సభ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో జ్ఞానం ద్వారా అనేకమైనటువంటి మార్పులు జరిగాయి మహనీయులు ఎందరో జ్ఞానం ద్వారానే సమాజ అభివృఎద్ధిలో సమూల మార్పులు తీసుకువచ్చారు. సామాజిక సంస్కృఎతిక ఆర్థిక రంగాలలో ఉన్నతంగా రాణించాలి అంటరానితనం వెంటాడిన విద్య అనే ఆయుధంతో అత్యున్నతమైనటువంటి యూనివర్సిటీలలో చదువుకుని ప్రపంచమే గర్వించేలా నేడు భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రూపొందించి ఒక మార్గ నిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పూలే, కాన్షిరాం ఇంకా ఎందరో మహానుభావులు జ్ఞానం అనే ఆయుధంతో సమాజంలో చైతన్యాన్ని రగిలించి నేటికి జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. మహనీయులు చూపినటువంటి దారిలో ప్రయాణించి విద్య, వైద్యం, ఆర్థిక రంగాలల్లో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలంటే జ్ఞానమే ప్రధానమైనది కాబట్టి అందరు జ్ఞాన ప్రచార సభ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని వారు పిలువునిచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

**బ్యాగరి విష్ణు, బక్కని సాయికుమార్**



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 17) : వట్టినాగులపల్లికి చెందిన డప్పు రవి కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా బ్యాగరి విష్ణు, బక్కని సాయికుమార్లు మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వాటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. అవసరమైతే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు అభినందనీయం



## తూము వినయ్ కుమార్

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై బీసీ సోదరులలో ఆనందం వ్యక్తమవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు కృాఎతజ్ఞతగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట వాస్తవ్యులైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, డాక్టర్ రామగాల. పరమేశ్వర్ వరంగల్ లోక్సభ కంటెస్టెంట్ అభ్యర్థి ఆధ్వర్యంలో ఢిల్లీ తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, షబ్బీర్ అలీ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా ప్రియతమ నాయకులు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళు తుందన్నారు ప్రతికూలంలోనూ ధనవంతులు ఉన్నట్లే పేదవారు ఉంటారని వారికి న్యాయం చేయాలని కోణంతో ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి తద్వారా ఆయా కులాల్లోని పేదలు లబ్ధి పొందేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీలు చేస్తున్న ఉద్యమాల నేపథ్యంలో ఎంతోమంది త్యాగాలతో నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గుర్తించి బీసీ కార్పొరేషన్ ఏర్పర్చినందుకు బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఆదే కాకుండా బీసీలకు భవిష్యత్తులో ఏ అన్యాయం జరగకుండా చూసుకుంటుందని వినయ్ కుమార్ గారు తెలియజేశారు, నిన్న 37 కార్పొరేషన్లు ఏర్పరచిన దాంట్లో కూడా బీసీలకు తగ్గిన న్యాయం జరిగిందని భావిస్తూ మరి ఇంకా రాబోయే కాలంలో కూడా మరిన్ని కార్పొరేషన్లలో బీసీలకు తగిన న్యాయం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ యాదవ్ కర్ణాటక ఓబీసీ వైస్ ప్రెసిడెంట్, ఢిల్లీ తెలుగు విద్యాసంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పేద విద్యార్థులకు రవాణా ఖర్చులు అందజేత



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపదవ తరగతి పరీక్షలు వ్రాయనున్న పేద విద్యార్థులకు సేవ్ ఎర్త్ ఫౌండేషన్, శ్రీ వెంకటేశ్వర ఛాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి వారు సంయుక్తంగా రవాణా ఖర్చులు అందజేశారు. సరూర్నగర్ జిల్లా పరిషత్ పాఠశాల లో 22 మందికి, ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 14 మందికి, హయత్నగర్ ప్రభుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 3 వందల రూపాయల చొప్పున మొత్తం 22 వేల 8 వందల రూపాయలు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేసి విద్యార్థులను ఆశీర్వదంచినట్లు సేవ్ ఎర్త్ ఫౌండేషన్, శ్రీ వేంకటేశ్వర ఛాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి వారు తెలిపారు. వివిధ వాట్సాప్ సమూహాల్లో మా అభ్యర్దనను సహృదయంతో స్వీకరించి గొప్ప ఔదార్యంతో దాతలు వారి దాతృత్వాన్ని చాటుకునే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మాకు త మ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి మేం తలపెట్టిన పదవ తరగతి పరీక్షలు వ్రాయనున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడం వారి దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ వితరణ కార్యక్రమాన్ని దాతలు శ్రీగోవిందం వెంకటేశ్వర్లు, గౌరీశంకర్, సాధుల ప్రకాష్, టి. సురేందర్, శ్రీ వేంకటేశ్వర ఛాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి బాధ్యులు టి. నరసింహం, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయ బృందం, హయత్నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, పి. భాస్కర్, ఇంజాపూర్ ప్రధానోపాధ్యాయులు జయత్రాచారి బృందాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు శ్రీ వెంకటేశ్వర చాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి బాధ్యులు టి. నరసింహం తెలిపారు. కార్యక్రమానికి అండగా నిలిచిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు : కొలన్ శ్రీనివాస్ రెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్1 కు చెందిన 200 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి సేవ గుణం, పేద ప్రజలకు సాయం చేయాలనే ఆయనకున్న పట్టుదలని చూసి ఆయన అడుగుజాడల్లో తాము నడవాలి అనుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ కృా ఎష్ణారెడ్డి, లింగాల గంగాధర్, కొలన్ బాల రెడ్డి, కొలన్ వీరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్‌రెడ్డికి సంరెడ్డి శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డికి గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సినాయర్ నాయకులు అయిన మల్‌రెడ్డి రాంరెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రహదారులు అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# పెద్దమ్మ తల్లి దివ్యానుగ్రహం లోకమంతటా సుఖశాంతులను ప్రసాదించాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆ పెద్దమ్మ తల్లి దివ్యానుగ్రహంతో లోకమంతటా సుఖశాంతులను ప్రసాదించాలని, దుష్టజన శిక్షణకు, భక్తజన రక్షకై యుగయుగాలనుండి అవతరిస్తున్న ఆది పరాశక్తి అమ్మ దుర్గాదేవి అని, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి దుండిగల్ లో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ తల్లి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తుర్ క్రిష్ణ, సీనియర్ నాయకులు చిన్నంగి వెంకటేష్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఎక్స్ ఎంపిటిసి బండారి మహేష్, ఈ.శ్రీనివాస్, ఈదులకంటి యాదయ్య, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, కొరివి నర్సింగ్ రావు, తలారి రాజు, పిట్ల వెంకటేష్, పిట్లా లక్ష్మన్, పిట్ల సత్యనారాయణ, యువ నాయకులు పిట్ల నరేష్, మోర హరీష్, శివ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హాకీంపేట్‌లోని మజ్లీస్ పార్టీ కార్యాలయం వద్ద దావ్ ఈ-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః టోలిచౌకి హాకీంపేట్‌లోని మజ్లీస్ పార్టీ కార్యాలయంవద్ద కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సమక్షంలో ఆదివారం రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకుని దావత్ ఈ– ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ విందులో పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత అరెస్టు అమానుష చర్య

## బీ.ఆర్.ఎస్ వనస్థలిపురం అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ జాగృతి చైర్మన్, మాజీ ఎంపి కల్వకుంట్ల కవితను ఈడి అరెస్టు చేయడం అమానుషచర్య అని వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ అన్నారు. గతంలో కవితపై ఎఫ్ఐఆర్‌లో పేరు లేదని, కేవలం విచారణ చేసివెళ్లారన్నారు. ప్రస్తుతం విచారణ పేరుతో వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగానే కవితను అరెస్టు చేశారని ఆయన తెలిపారు. మొదటి విచారణ మాత్రమే అని వచ్చిన వారు తర్వాత అరెస్టు ఎలా చేస్తారని చింతల ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న సందర్భంగా కావాలిన కవితను అరెస్టు చేశారని విచారణకి వచ్చే ముందే తిరుగు ప్రయాణంలో కవిత పేరుపై టికెట్ బుక్ చేసుకొని రావడంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు.

# బీటీ రోడ్డు పనులు పూర్తిచేయాలని మంత్రికి వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 17 )ఆమనగల్లు మున్సిపాలిటీలోని జంగా రెడ్డిపల్లి గ్రామం నుంచి చంద్రాయన పల్లి గ్రామం వరకు అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని కోరుతూ ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ కల్లు రమణారెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ జంగారెడ్డి పల్లి నుంచి మాడుగుల మండలం చంద్రా యిన్ పల్లి వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన బిటి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించా లని మంత్రిని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. 17 కిలోమీటర్ల అసంపూర్తి పనులకు రూ. 30 కోట్లు విడుదల చేయాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించి పార్లమెంటు ఎన్నికల అనంతరం నిధులు విడుదల చేస్తానని మంత్రి తెలిపినట్లు రమణారెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు మండలంలో పలు బీటీ రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు రమణారెడ్డి పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు సంజీవరెడ్డి, పరుశరాం రెడ్డి తదితరులు ఉన్నారు.

# మోడీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుంది

## మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మార్చ్ 17)ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎం తో అభివృద్ధి సాధించిందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గొడిచర్ల వెంకటేష్ తో పాటు ఆయన అనుచరులు పెద్ద ఎత్తున ఆదివారం రోజున జన్వాడ గ్రామంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టనున్నారని ఆయన జోష్యం చెప్పారు. ప్రధాని మోడీ దేశ అభివృద్ధి కోసం విజన్‌తో పనిచేస్తున్నారని వివరించారు. ప్రతిపక్షాల దృష్టి మొత్తం ఎన్నికలపైనే ఉండగా, ప్రధాని మాత్రం అభివృద్ధి గురించి ఆలోచిస్తున్నారని అన్నారు. దేశ విదేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరు మారు మ్రోగుతున్నదని గుర్తు చేశారు. ఉచిత బియ్యం, వరికి మద్దతు ధర, సబ్సిడీపై యూరియా ఇస్తున్నది ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. ధనిక రాష్ట్రమని చెప్పి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను దివాలా తీయించారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబమే తెలంగాణలో ధనికులయ్యారని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, కృపాష్టారెడ్డి, వార్డు సభ్యుడు శివకుమార్, కాట్నే నరసింహ, భోజన నరసింహ, పోతురాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తే చర్యలు

## రాజకీయ నేతలతో జిల్లా అడిషనల్ కలెక్టర్ సమావేశం



**రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్**

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 17): ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఆదివారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్‌తో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియామావళి, నామినేషన్‌లు, పోలింగ్ ప్రక్రియ తదితర వాటిపై వివరించారు. ఎన్నికల కోడ్ ప్రకటించిన తేది నుంచి ఫలితాలు విడుదలయ్యే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. కులాలు, మతాల మధ్య వివిధ భాషలు మాట్లాడే వారి మధ్య చిచ్చు పెట్టడం కోడ్ ఉల్లంఘన అవుతుందన్నారు. రాజకీయ నేతలు ప్రత్యర్థి పనితీరుపై విమర్శలు చేయొచ్చు కానీ వ్యక్తిగత దూషణలకు దిగకూడదని తెలిపారు. కులం, మతం పేరుతో దూషించి ఎన్నికల్లో లబ్ది పొందడం ఎన్నికల నియామావళికి వ్యతిరేకం అన్నారు. దేవాలయాలు, మస్జీదులు, చర్చీలు ఇలా ఏ ప్రార్థన మందిరాన్ని కూడా ఎన్నికల ప్రచారం కోసం వినియోగించకూడదన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, వారిని బెదిరించడం లాంటివి కోడ్ ఉల్లంఘన కిందికి వస్తాయన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ నేతలు సహకరించాలని కోరారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17): జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా రాజకీయ ప్రజా ప్రతినిధులు సహకరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. కలెక్టరేట్లోని తన చాంబర్లో ఎన్నికల నియామవళి అమలు, విధివిధానాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు వీలుగా సహకరిం చాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియామవళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఎన్నికల నియామవళి ని ఉల్లంఘన పాల్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటా మని ఆయన అన్నారు. పార్టీలు గాని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, పార్టీలు గాని అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనను పాల్పడకూడదని ఆయన సూచించారు.పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలను సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో వికారాబాద్ డిప్యూటీ తాహసిల్దార్ రాజేందర్, బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం ప్రతి నిధులతో పాటు రెవెన్యూ

# ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సదానంద రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17): భారత ప్రధాని నరేంద్ర మోడీని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు టి.సదానంద రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీని హెలిప్యాడ్ దగ్గర కలిశారు.

# ముఖ్యమంత్రిని కలిసిన సురేందర్ ముదిరాజ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 17) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేటర్ మేడ్చల్ జిల్లా గౌడవల్లి గ్రామ మాజీ సర్పంచ్ గరిశెల సురేందర్ ముదిరాజ్ హైదరాబాదులోని ముఖ్యమంత్రి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేశారు.

# ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు

## – జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17) : దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు శనివారం నాడు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదివారం నాడు ప్రకటించారు. ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. వాస్తవానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ గత ఫిబ్రవరి 26వ తేదీ నుండే అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడిందని గుర్తు చేశారు. తాజాగా లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన దృష్ట్యా, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

# 10 విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ : జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మేజర్‌న్యూస్ (మార్చి 17): జిల్లాలో నేటి నుండి ప్రారంభకానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర ఎవ్వరు గుంపులు గుంపులుగా గుమిగూడి ఉండవద్దన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్ తీసుకోని వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్ష సమయంలో మూసివేసుకోవాలన్నారు. ఎవరైనా పరీక్ష కేంద్రాల దగ్గర చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాయాలని కోరారు.